క్లుప్తంగా

సేవలకు గుర్తింపు



నింద్ర: మండలంలోని కేఆర్ పాలెంలోని శ్రీ మహాలక్ష్మి ఆలయంలో అర్చకుడిగా పనిచేస్తున్న బ్రహ్మశ్రీ రూపిష్‌కృష్ణ ఆచార్యులకు వివేకానంద ఆదర్శరత్న సమ్మాన్ వారు గౌరవ సర్టిఫికెట్‌కు అర్హత సాధించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉత్తమ జ్యోతిష్యుడు, పురోహిత్‌గా చేసిన సేవలను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలిపారు.

ఎంపీటీసీకి మాజీ డిప్యూటీ సీఎం పరామర్శ



ఎంపీటీసీని పరామర్శిస్తున్న మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

గంగాధర నెల్లూరు : అనారోగ్య కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న జీడీ నెల్లూరు మండలం అగర మంగళం ఎంపీటీసీ సభ్యురాలు ఇందిరను మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని, ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వీరక నెల్లూరు కోదండన్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి కృపాలక్ష్మి

గంగాధర నెల్లూరు : గంగాధర నెల్లూరు మండలంలోని ముక్కలతూరు గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్త రజనీకి మాతృ వియోగం జరిగింది. గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఇన్‌చార్జి కృపాలక్ష్మి.. రజనీ తల్లి రాజకుమారి(70) మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ హరిబాబు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.


మినీ గోకులాల నిర్మాణాలను పూర్తి చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న పశుసంవర్ధక శాఖ జేడీ ప్రభాకర్

గంగాధర నెల్లూరు : మినీ గోకులాల షెడ్డు నిర్మాణాలపై ప్రభుత్వం అందిస్తున్న రాయితీలపై రైతులు అవగాహన కలిగి ఉండాలని పశు సంవర్ధక శాఖ జేడీ ప్రభాకర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మినీ గోకులాల షెడ్డు నిర్మాణం, రైతుల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యాప్తంగా రైతులందరూ మినీ గోకులాల షెడ్లను సద్వినియోగం చేసుకోవాలని, త్వరితగతిన నిర్మాణాలను పూర్తి చేసి ప్రభుత్వ రాయితీలను పొందాలని సూచించారు. కార్యక్రమంలో మండల పశుసంవర్ధక శాఖ ఏడీ మురళీమోహన్, ఎంపీడీవో హరి ప్రసాద్ రెడ్డి, ఏపీఎం శ్రీనివాసులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

అంతర పంటలపై ఆసక్తి



కొబ్బరి తోటలో అంతర పంటగా వంగతోట

విజయపురం : మండలంలోని రైతులు అంతర పంటలపై ఆసక్తి చూపుతున్నారు. ప్రధానంగా మామిడి, కొబ్బరి తోటల్లో అంతర పంటలు సాగు చేసి అధిక లాభం పొందుతున్నారు. పాతర్కాడు, జంబాడలోని రైతులు మామిడిలో వేరుశెనగ, కొబ్బరి తోటలో నువ్వులు సాగు చేస్తున్నారు. అంతర పంట ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించవచ్చునని, అలాగే భూసారం పెరిగి మామిడి చెట్లు త్వరగా పెరిగే అవకాశం ఉంటుందని రైతులు చెబుతున్నారు. అంతర పంటలకు వాడే ఎరువులు, క్రిమి సంహార మందులు వలన మామిడి, కొబ్బరి తోటలకు హానికరం కాదని తెగుళ్లకు గురికాకుండా ఉంటాయని తెలిపారు. ఇప్పటికే మహారాజపురం, నార్పరాజుకండ్రిగ, శ్రీహరిపురంలో అంతర పంటలుగా ఆకు కూరలు, సొరకాయ సాగు చేస్తున్నారు.

స్వామి సేవలో పునర్నిర్మాణ దాతలు

కాణిపాకం: కాణిపాకంలోని శ్రీ వరసిద్ధి వినాయకస్వామిని బుధవారం ఆలయ పునర్నిర్మాణ దాతలు దర్శించుకున్నారు. దాతలు ఐకా రవి, గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్ స్వామిని దర్శించుకోగా వారికి ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. తీర్థ ప్రసాదాలు, స్వామి చిత్ర పటం అందజేశారు. కార్యక్రమంలో ఈఈ వెంకటనారాయణ, సిబ్బంది కోదండపాణి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రగతిలేని రథచక్రం



నిరుపయోగంగా క్యాంటీన్ భవనం

ప్రభుత్వం మారడంతో ఆర్టీసీ సేవల రూటు మారింది. బస్సుల సంఖ్యను తగ్గించడంతో పాటు ప్రయాణికులకు మెరుగైన సేవలను అందించడంలో స్థానిక ఆర్టీసీ విఫలమవుతోంది. గతంలో ప్రయాణికులకు సేవలందించడంలో పుత్తూరు డిపో జిల్లాలోనే ప్రథమ స్థానంలో ఉండేది. ప్రస్తుతం తిరోగమనంలో పయనిస్తోంది. గతంలో 130 బస్సులతో పరుగులు పెట్టిన పుత్తూరు ఆర్టీసీ డిపో ప్రస్తుతం 75 బస్సులకే పరిమితమైంది. అద్దె బస్సులు సైతం 14 నుంచి 11కు కుదించారు. ఈ గణాంకాలే డిపో తిరోగమన పనితీరుకు నిదర్శనాలు.

- 55 బస్సులను రద్దు చేసిన పుత్తూరు ఆర్టీసీ డిపో!
- తిరోగమనంలో స్థానిక ఆర్టీసీ సేవలు
- హైదరాబాద్ సర్వీసు సత్యవేడుకు తరలింపు
- అసౌకర్యాలతో ప్రయాణికుల ఇక్కట్లు

పుత్తూరు : డిపో నుంచి తిరుపతి, తిరుమల, చిత్తూరు, తిరుత్తణి, కంచి, తిరువళ్లూరు వంటి పట్టణాలతో పాటు పలు గ్రామాలకు సర్వీసులు నడుస్తుంటాయి. విద్యా కేంద్రంగా దినదినాభివృద్ధి చెందుతున్న పుత్తూరుకు విద్యార్థుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. పుత్తూరు డిపో పరిధిలో సుమారు 25 వేల మంది ప్రయాణికులు నిత్యం ఆర్టీసీపై ఆధారపడి తమ గమ్యస్థానాలకు చేరుతుంటారు. అయితే ఇటీవల కాలంలో 55 బస్సులను రద్దు చేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో ఆటోలు, ప్రైవేటు బస్సులపై ఆధారపడాల్సి వస్తోందని ప్రయాణికులు వాపోతున్నారు.

బస్టాండ్‌లో అవస్థలు

పుత్తూరు బస్టాండ్‌లోకి అడుగుపెట్టే ప్రయాణికులకు సమస్యలు స్వాగతం పలుకుతాయి. ప్రయాణ బడలికతో వచ్చిన వారికి బస్టాండ్‌లో ఏదైనా తినాలంటే క్యాంటీన్ కనబడదు. కొన్నేళ్లుగా ఇక్కడి క్యాంటీన్‌ను మూసివేశారు. క్యాంటీన్ భవనం సైతం అధ్వానంగా మారింది. ఇక బస్టాండ్ ప్రవేశ ద్వారం వద్దకు వచ్చిన ప్రయాణికులకు లోపలికి అడుగు పెట్టాలా? వద్దా అనుమానం కలగక మానదు. ఎందుకంటే ముందుగా దర్శనమిచ్చేది కూలడానికి సిద్ధంగా ఉన్న ప్రవేశ ద్వారం. పైకప్పు పెచ్చులు ఊడిపడి కమ్మీలు దర్శనమిస్తున్నాయి. బస్టాండ్ ఆవరణలో స్వచ్ఛ భారత్ పేరిట నిర్మించిన టాయిలెట్స్ ప్రారంభించకనే శిథిలావస్థకు చేరాయి. బస్టాండ్ లోపల ఉన్న టాయిలెట్స్‌కు వెళ్లాలంటే నిర్వహణ చార్జీల పేరిట అదనపు రుసుం చెల్లించాల్సిన దుస్థితి నెలకొంది.



పుత్తూరు ఆర్టీసీ డిపో



బస్టాండ్ ప్రవేశ ద్వారంలో పైకప్పు దుస్థితి



అపరిశుభ్రంగా మరుగుదొడ్లు

రద్దు చేసిన సర్వీసులు

పుత్తూరు నుంచి హైదరాబాద్‌కు ఉన్న సూపర్ లగ్జరీ సర్వీసును సత్యవేడుకు తరలించారు. నగరి నుంచి నెల్లూరుకు వెళ్లే సర్వీసును రద్దు చేశారు. పుత్తూరు నుంచి నగరి మీదుగా చిత్తూరుకు వెళ్లే సర్వీసును ఎత్తేశారు. పుత్తూరు నుంచి బాదూరు మీదుగా తిరుపతికి వెళ్లే రెండు సర్వీసుల్లో ఒకటి, అప్లాయిగుంట మీదుగా తిరుపతికి వెళ్లే రెండు సర్వీసులను తొలగించారు. పుత్తూరు నుంచి చవటగుంట మీదుగా పెనుమూరుకు గతంలో నాలుగు సర్వీసులు ఉండగా ఒక్కదానికే పరిమితం చేశారు. ఇలా పలు బస్సులను రద్దు చేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

అదనపు సర్వీసులు నడుపుతున్నాం



ఉన్న బస్సులతోనే అదనపు సర్వీసులు నడుపుతున్నాం. ప్రస్తుతం మా ఉద్యోగుల పనితీరు మెరుగు పడింది. అనవసర సెలవులు పెట్టకుండా ప్రతి సర్వీసు ప్రతి రోజూ నడుస్తోంది. ఒక్కోసారి అదనపు ట్రిప్‌లు తిప్పుతున్నాం. బస్టాండ్ ఆవరణలో స్వచ్ఛ భారత్ పేరిట నిర్మించిన టాయిలెట్స్‌కు నీటి నిర్వహణ కనెక్షన్ లేదు. దీంతో నిర్వహణ సాధ్యపడలేదు. బస్టాండ్ ప్రవేశ ద్వారం వద్ద మరమ్మతుల కోసం సివిల్ ఇంజినీరింగ్ వారు టెండర్లు పిలిచారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. క్యాంటీన్ నిర్వహణ కోసం ఏడుసార్లు టెండర్లు పిలిచినా ఎవరూ ముందుకు రాలేదు. దీంతో క్యాంటీన్ ఖాళీగా ఉంది.

– ఎం.ఎస్.ప్రశాంతి, డిపో మేనేజర్, పుత్తూరు

నూతన రకాల సాగుతో దిగుబడులు



ఇరుగువాయిలో వరి పంటను పరిశీలిస్తున్న అధికారులు

నింద్ర : మండలంలోని రైతులు వరి, వేరుశెనగ వంటి పంటలు సాగు చేసే రైతులు నూతన రకాలు సాగు చేయడం వలన అధిక దిగుబడులు సాధించవచ్చునని డీఆర్‌ఎస్ ఏడీఏ నాగ పద్మిణి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఇరుగువాయి గ్రామంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులు నూతన రకాలు సాగు చేయడం వలన అధిక దిగుబడులు సాధించవచ్చునన్నారు. వరిలో ఎరువుల యాజమాన్యం, సస్యరక్షణ తదితర వాటిపై సూచనలు చేశారు. కార్యక్రమంలో నగరి ఏడీఏ సౌభాగ్యలక్ష్మి, మండల వ్యవసాయాధికారి తులసీరాం, పశువైద్యాధికారి సాయిసంధ్య, రైతులు పాల్గొన్నారు.

ఘర్షణ ఘటనలో నలుగురిపై కేసు

పుత్తూరు : మండల పరిధిలోని వేపగుంటలో ఈనెల 17వ తేదీ రాత్రి జరిగిన ఘర్షణ కేసులో నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు బుధవారం ఎస్‌ఐ ఓబయ్య తెలిపారు. వేపగుంట గ్రామానికి చెందిన సరస్వతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు చెప్పారు. సరస్వతిని అసభ్య పదజాలంతో దూషించడంతో పాటు అడ్డు వచ్చిన బాబునాయుడుపై దాడి చేసిన వేపగుంట దళితవాడకు చెందిన నితన్, తిరుమల, ఆకాష్, నందపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

వేమాపురం అండర్ రైల్వే బ్రిడ్జి పరిశీలన

సాక్షి ఎఫెక్ట్..

వడమాలపేట (విజయపురం) : వడమాలపేట మండలం వేమాపురం అండర్ రైల్వే బ్రిడ్జి సమస్యపై 'సాక్షి' దినపత్రికలో బుధవారం 'పట్టాలు దాటితేనే చదువులు' అనే శీర్షికతో కథనం ప్రచురితం అయింది. దీనికి రైల్వే శాఖ సిబ్బంది, ఎంపీడీవో స్పందించారు. బ్రిడ్జి కింద నిలుస్తున్న ఊట నీటిని రైల్వే శాఖ సిబ్బంది మోటారు పెట్టి నీటిని తొలగించారు. అనంతరం ఎంపీడీవో శేషగిరిరావు, పీఆర్ ఏఈ నాగేంద్రతో కలిసి ఆ ప్రాంతాన్ని బుధవారం పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ.. అండర్ రైల్వే బ్రిడ్జి సమస్యను రైల్వే శాఖ, జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. అంత వరకు పిల్లలు, వృద్ధులు, రైలు పట్టాలు దాటకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.



రైల్వే బ్రిడ్జి కింద నీటిని తోడేసిన దృశ్యం.. పరిశీలిస్తున్న ఎంపీడీవో, పీఆర్ ఏఈ

కదలని మురుగు.. పిచ్చిమొక్కల దరువు



మురుగు కాలువలో పెరిగిన పిచ్చిమొక్కలు

విజయపురం : మండలంలోని జంబాడ ఆది ఆంధ్రవాడలో మురుగు కాలువను శుభ్రం చేయాలని స్థానికులు కోరుతున్నారు. కాలువలో పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడంతో మురుగు ముందుకు కదలడం లేదని ప్రజలు వాపోతున్నారు. రోజుల తరబడి మురుగు నిలిచి ఉండటంతో దుర్వాసనతో పాటు దోమలు వృద్ధి చెంది, రాత్రి పూట కంటిపై కునుకు లేకుండా చేస్తున్నాయని, అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. కాలువలో పిచ్చి మొక్కలు పెరిగి విష సర్పాలకు నిలయంగా మారిందని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన అధికారులు కాలువలో పిచ్చి మొక్కలను తొలగించి మురుగు ముందుకు వెళ్లేలా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



బహుమతి ప్రదానం చేస్తున్న ప్రిన్సిపల్ వేణుగోపాల్

నగరి : ప్రతి విద్యార్థి పుస్తక పఠనం అలవర్చుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వేణుగోపాల్ పేర్కొన్నారు. బుధవారం కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాలలోని గ్రంథాలయంలో విద్యార్థుల సౌకర్యార్థం 20 వేలకు పైగా పుస్తకాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఇందులో పోటీ పరీక్షల పుస్తకాలు ఉన్నాయని వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ విభాగాల అధిపతులు మాట్లాడుతూ.. గ్రంథాలయాల విశిష్టతను వివరించారు. అనంతరం వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు రేవతి, పంకజం, అరుణకుమారి, మహేశ్వరి, శ్రీలక్ష్మి, చినపాపమ్మ, వరలక్ష్మి, నవీన, శివకుమార్, లాల్‌భాషా పాల్గొన్నారు.

పుత్తూరు : గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవడం ద్వారా తమ లక్ష్యాలను సాధించవచ్చని ఎంఈఓ తిరుమలరాజు పేర్కొన్నారు. బుధవారం గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని అన్నారు. విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని సూచించారు. గ్రంథాలయాల్లో పోటీ పరీక్షా పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని వాటిని వినియోగించుకోవాలన్నారు. అనంతరం వారం రోజులుగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, ధ్రువప్రతాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ–2 బాలసుబ్రహ్మణ్యం, గ్రంథాలయాధికారి మీనాకుమారి, టీచర్ నాగరత్నమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

వడమాలపేట (విజయపురం) : ఈనెల 14 నుంచి 20 వరకు నిర్వహించిన 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు బుధవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈవో తులసీరామ్ విజేతలకు బహుమతి ప్రదానం చేసి మాట్లాడుతూ.. విద్యార్థులు సెల్‌ఫోన్‌కు బానిసలు కాకుండా గ్రంథాలయాలకు వచ్చి పుస్తక పఠనం ద్వారా విజ్ఞాన సంపాదించుకొని ఉన్నతస్థాయికి చేరుకోవాలని అన్నారు. సెల్ ఫోన్, యూట్యూబ్, ఫేస్‌బుక్ లాంటి సోషల్ మీడియా ప్రభావంతో విద్యార్థుల్లో రానురాను పుస్తక పఠనాసక్తి తగ్గిపోతోందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల, కళాశాలల్లో గ్రంథాలయాలు ఏర్పాటు చేసి విద్యార్థుల్లో భాషా పరిజ్ఞానం పెంపొందించాలని సూచించారు. గ్రంథాలయ వారోత్సవాలు విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన అందరికీ గ్రంథాలయ అధికారిణి దాక్షాయణి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భారతి, కుమారి, నాగేశ్వరావు పాల్గొన్నారు.

మామిడిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



సమావేశంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్త సుధాకర్

పెనుమూరు(కార్వేటి నగరం) : మామిడిలో సస్యరక్షణతోనే మంచి దిగుబడి వస్తుందని రాష్ట్రీయ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ సుధాకర్ తెలిపారు. బుధవారం పెనుమూరులో శ్రీ బలరామదేవ్ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో మామిడిలో సస్యరక్షణపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెగుళ్ల నివారణకు అవసరమైన మందుల పిచికారినీ దశల వారీగా చేపట్టాలన్నారు. పూత, పిందె దశలో అవసరం మేరకు మాత్రమే మందులను పిచికారీ చేయాలన్నారు. మామిడి కాయలు కోడిగుడ్డు సైజు వచ్చిన దశలో దోమకాటుకు గురవకుండా ఉండేందుకు ముందస్తుగా కవర్లు తొడగాలన్నారు. ఈ విధానం ద్వారా ఆశించిన మేరకు నాణ్యమైన కాయలు దిగుబడి అవుతాయన్నారు. కార్యక్రమంలో శ్రీ బలరాందేవ్ రైతు ఉత్పత్తిదారుల సంఘ అధ్యక్షుడు వెంకటరమణ నాయుడు, ఎఫ్‌పీఓ కార్యనిర్వాహక కార్యదర్శి ఆనంద నాయుడు, రైతులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు



ఎడ్ల బండి, ట్రాక్టర్ యజమానులతో మాట్లాడుతున్న అధికారులు

విజయపురం : ఎడ్ల బండిపై ఇసుక తరలించి అమ్ముకోవచ్చు..కానీ నిల్వ చేసుకోవడానికి అనుమతి లేదని తహసీల్దార్ కిరణ్ తెలిపారు. బుధవారం ఎస్‌ఐ బలరాంతో పాటు మైనింగ్ అధికారులు కేవీ శ్రీరామపురంలోని కుశస్థలి నదిని పరిశీలించారు. అనంతరం కేవీ శ్రీరామపురం కాలనీ ఎడ్ల బండి, ట్రాక్టర్ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఎస్‌ఐ బలరాం మాట్లాడుతూ.. ఇసుక అవసరమైన వారు ఎడ్ల బండి, ట్రాక్టర్‌తో ఇసుక తీసుకోవచ్చు. అయితే డంపింగ్ చేసి తమిళనాడుకు తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉదయం 6 నుంచి సాయంత్రం వరకే ఇసుక తీసుకోవడానికి అనుమతి ఉందని, రాత్రి పూట ఇసుక తరలించడం చట్ట రీత్యా నేరమన్నారు. అలాగే అగ్రికల్చర్ ట్రాక్టర్‌తో ఇసుక తరలించకుండా కమర్షియల్ ట్రాక్టర్‌తోనే ఇసుక తరలించాలని సూచించారు. ఇసుకను అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

ఉరుస్తున్న తహసీల్దార్ కార్యాలయం



బీటలు వారిన గోడలు

విజయపురం : తహసీల్దార్ కార్యాలయం 2008లో నిర్మించారు. ఎక్కడ చూసినా గోడలు బీటలు వారి చిన్నపాటి వర్షానికే ఉరుస్తున్నాయి. ఒక భవనం నిర్మిస్తే కనీసం పాతికేళ్లు కూడా ఉండలేదంటే వాటి నిర్మాణం ఎంత అధ్వానంగా ఉందో అర్థమవుతోంది. తహశీల్దార్ కార్యాలయంలో రికార్డులను పెట్టుకోవడానికి సరైన గదులు లేవు. ఇది వరకు ఎంతో మంది జిల్లా అధికారులు కార్యాలయానికి వచ్చినా ఎవరూ పట్టించుకోలేదు. ఇప్పటికైన జిల్లా అధికారులు తహశీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించి, మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

కమనీయం.. ద్రౌపదీ దేవి కల్యాణం



మాంగళ్య ధారణ చేస్తున్న అర్చకులు



కల్యాణోత్సవానికి హాజరైన దంపతులు

వెదురుకుప్పం : పండితుల వేద మంత్రోశ్చరణాలు... మంగళ వాయిద్యాలు, మేళ తాళాల నడుమ ద్రౌపదీ దేవి అమ్మవారి కల్యాణోత్సవం కనుల పండువగా సాగింది. మండలంలోని చవటగుంటలోని ద్రౌపదీ సమేత ధర్మరాజుల ఆలయంలో జరుగుతున్న మహా సంప్రోక్షణ పూజల్లో భాగంగా బుధవారం అమ్మవారి కల్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. మూడు రోజుల పాటు జరిగిన పూజలు ముగిశాయి. కాగా ఉదయాన్నే అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. హోమం, మూలవర్లకు కలశస్థాపన పూజ, మహా పూర్ణాహుతి, మహా సంప్రోక్షణలు జరిపించారు. అనంతరం ఆలయ ఆవరణలో పెళ్లి పందిరి ఏర్పాటు చేసి ఉత్సవ మూర్తులను ఆసీనులు చేశారు. పట్టు పీతాంబరాలు, వెండి తొడుగులతో కూడిన ఆభరణాలతో పాటు సుగంధ పరిమళాలు వెదజల్లే ద్రవ్య మూలికలతో ముస్తాబు చేశారు. సకల దేవతలకు ఆహ్వానం పలుకుతూ మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా మాంగళ్యధారణ చేశారు. మహిళలు పెద్ద ఎత్తున హాజరై మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం భాగవతారిణి భారతిచే హరికథ కాలక్షేపం నిర్వహించారు. మూడు రోజుల పాటు ఆలయ ధర్మకర్త రాధాకృష్ణారెడ్డి, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పూజలు జరిపించారు. పూజల్లో కమిటీ సభ్యులు నరసింహారెడ్డి, సభాపతిరెడ్డి, ఢిల్లీ రెడ్డి, వరదారెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన అవసరం



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

పుత్తూరు : అంగన్‌వాడీ వర్కర్లు బాల్య వివాహాలపై అవగాహన కలిగి ఉండాలని ఏఎస్‌ఐ పొన్నుస్వామి పేర్కొన్నారు. బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏఎస్‌ఐ మాట్లాడుతూ.. అంగన్‌వాడీ వర్కర్లు బాల్య వివాహాలపై అవగాహన కలిగి ఉంటే గ్రామాల్లోని పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించడానికి అవకాశం ఉంటుందన్నారు. పిల్లలను పెద్ద చదువులు చదివించి, వారి కాళ్ల మీద వారు నిలబడేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. బాల్య వివాహాలను నిరోధించడంలో తల్లుల పాత్ర కీలకమన్నారు. అలాగే చైల్డ్ హెల్ప్ లైన్ 1098, ఉమెన్ హెల్ప్ లైన్ 181 గురించి వివరించారు. అనంతరం స్థానిక మెయిన్ స్కూల్, గేట్ పుత్తూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థినులతో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు గీతాంజలి, సంధ్య, రోజా రమణి, మహిళా సంరక్షణ కార్యదర్శి రాధ, పుత్తూరు, వడమాలపేట మండలాల అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

కారు ఢీకొని తెలుగు జర్నలిస్టు మృతి



ప్రదీప్‌కుమార్(ఫైల్)

సాక్షి,చెన్నై : మదుర వాయిల్ బైపాస్ రోడ్డులో వేగంగా దూసుకొచ్చిన బీఎండబ్ల్యూ కారు ఢీ కొనడంతో మోటారు సైకిల్‌పై వెళ్తున్న తెలుగు జర్నలిస్టు ప్రదీప్‌కుమార్ మృతి చెందాడు. చిత్తూరు జిల్లా నగరి సమీపంలోని లక్ష్మి నరసింహరాజు వారి పాలెంకు చెందిన ప్రదీప్‌కుమార్(39) చెన్నై అంబత్తూరులో భార్య, కుమార్తెతో నివాసం ఉన్నాడు. గతంలో పలు తెలుగు ఛానళ్లలో కెమెరా మెన్‌గా పనిచేశాడు. ప్రస్తుతం యూట్యూబ్ చానల్ నడుపుతూ జర్నలిస్టుగా జీవితాన్ని సాగిస్తున్నారు. అలాగే పార్ట్ టైమ్‌గా బైక్ ట్యాక్సీని నడుపుకుంటూ కుటుంబాన్ని చెన్నైలో పోషిస్తూ వచ్చాడు. మంగళవారం అర్ధరాత్రి సమయంలో బైక్ ట్యాక్సీ బుకింగ్ ను ముగించుకుని ఇంటికి వెళ్తుండగా ఈప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ప్రదీప్‌కుమార్ అక్కడికక్కడే మృతిచెందాడు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకెళ్లారు. కాగా, ప్రదీప్‌కుమార్ కుటుంబానికి తెలుగు పాత్రికేయుల సంఘం (తేజస్) తరపున రూ. 50 వేలు సాయం అందించనున్నట్లు ప్రధాన కార్యదర్శి గోటేటి వెంకటేశ్వరరావు తెలిపారు.

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE OF CHITTOOR.
I.P.No. 18 of 2024

Between:
1.S.Saranga Pani, S/o late S.Subramanyam,
2.S.Lokeswari, W/o S.Saranga Pani,
Both are residing at D.No. 5-10, Renuka Nagar, Kalavagunta,Chittoor, A.P-517127 ...**Petitioners**
And
N.Guna Mandadi & Others ...Respondents:
NOTICE TO THE RESPONDENTS NO. 1 TO 23

1. **N.Guna Mandadi**, S/o N.Ganga Mandadi, residing at Katikapalli post, village and panchayat, S.R. Puram mandal, Chittoor District, A.P
2. **Venkatesh Mandadi**, S/o late B.Krishna Mandadi, residing at Katikapalli post, village and panchayat, S.R. Puram mandal, Chittoor District, A.P
3. **S.Raghu**, S/o late S.Thamaiah, residing at Poonepalli village. Post, Kalavagunta panchayat, Penumuru mandal, Chittoor District, A.P
4. **J.K. Balaji**, S/o late Krishna swamy, residing at near Sathyammagudi, Murakambut (P), Chittoor District, A.P
5. **S.Ramamoorthy**, S/o late Subramanyam, residing at M.Agraharam, Murakambut(P), Chittoor District, A.P
6. **S. Haribabu**, S/o Sahadevam, residing at M.Agraharam, Murakambut (P), Chittoor District, A.P
7. **S.Anand Naidu**, S/o Venkatappa Naidu, employee in District cooperative printing press, court down, Gandhi road, Chittoor, A.P
8. **S.Hari Boyadu**, S/o late S.Peddabba Boyadu, residing at Kokavaluru village, Murakambut post, Murakambatu, Chittoor District, A.P
9. **Bramhananda Reddy**, C/o Roopkumar Reddy, residing at D.No. 100, Lakshmi Nilayama, Bandla Veedhi, M.R Palli, Santhapeta, Chittoor town and District, A.P
10. **S.Thabur Basha**, C/o Mumthaj Begum, residing at Mailavaripalli village, Pallicheruvu,Thavanampalle mandal, Kanipakam post, Chittoor District, A.P
11. **Srinivasulu Reddy**, S/o Subbareddy, residing at Bairagipettada, Arch Line, Near Canara Bank, Tirupati, Annamayya Circle, Tirupati District.
12. **Muni Kesavaulu Reddy**, S/o late Bhaskar Reddy, residing at Penumuru cross road, Murakambattu post, Murakambattu, Chittoor District, A.P
13. **P.Badri, (SRK Traders)** S/o Pattabhi naidu, residing at Penumuru cross road, Murakambattu post, Murakambattu,Chittoor District, A.P
14. **P.R. Chennakesava Reddy**, S/o Rathnam Reddy, [Sri Vinayaka Electronics and Hardware] Penumuru cross road, Murakambattu post, Chittoor District, A.P
15. **K.Bramhachari**, S/o Late Mohana Achari, residing at Penumurucrossroad, Murakambattu(P), Chittoor District A.P
16. **K.N. Kesavan**, S/o late K.Narayanawmy, retired P.S., residing at Penumuru cross railway gate, Murakambattu post, Chittoor District, A.P
17. **K.L. Saravana**, S/o late Lokanadham Mudaliar, residing at Penumuru cross railway gate, Murakambattu post, Chittoor District, A.P
18. **Suresh**, S/o late Kannan, residing at Sathyammagudi Veedhi, Murakambattu post, Chittoor District, A.P
19. **Bhaskar Naidu**, So Late Narasimhulu Naidu,Vijaya Granite factory (owner), Matampalli (V), Kalavagunta(P), Gulthavaluru panchayat, Penumuru (M), Chittoor District
20. **D.Uday Kumar**, S/o Dhakshinamoorthy, Gangamma veedhi, Murakambattu post, Chittoor District, A.P
21. **Vijay Kumar**, S/o Manomarimalan, opposite to Karur Vysya Bank, Beside Balaji Kalyana mandapam, Murakampat Post, Chittoor District, A.P
22. **Chittamma**, W/o Mani Mudaliar, residing at Renuka Nagar, Poonepalli(V&P), Penmuru(M), Chittoor Distr. A.P
23. **G.Pavithra**, W/o G.Murali, Kommireddigaripalli, Karvetigaripalli(P), Pulicherla(M), Chittoor District, A.P

Sir, Please take notice that the above I.P. filed by the above petitioners against the respondents declaring the petitioners as an insolvent and the same is posted to **06.12.2024** for your notice. Please be present on the saiddate before the said court on **06.12.2024** at **10-30 A.M.** either in person or through an Advocate and to raise any objections if any, failing which the matter will be decided in your absence as exparte.

(BY ORDER OF THE HON'BLE COURT)

R.S.SARAN TEJA, P.THYAGARAJULU
Advocates for Petitioners, Chittoor